ఈవారం కథ

# మస్కట్ మల్లయ్య

పూల బుష్షర్ట్, పూల పూల లుంగీ వేసుకొని బుర్రమీసాలతో వున్న ముప్పై ఐదు సంవత్సరాల వ్యక్తి గబగబా నడుస్తున్నాడు. అతన్ని చేరుకోవడానికారాట పడుతూ గబగబా నడవడానికి వయసడ్డం వస్తుంటే ఆయాసపడుతున్నాడు ఏడు పదులు దాటిన మాధవరావు... ఆతన్నందుకోవడమిక తన నుంచి కాదని



కాలువ మల్లయ్య

"మల్లయ్యా! ఓ మస్కట్ మల్లయ్యా! ఆగు బిడ్డాగు..." అన్నాడు.

ఆ మాటలు విని మరింత వేగంగా నడుస్తు న్నాడు మల్లయ్య...

"మల్లన్నా! ఓ మస్కట్ మల్లన్నా! కొంచెమాగు బిడ్డ..." కేకేసినట్టన్నాడు మాధవరావు.

లుంగీ పైకి మలిచి బొడ్లో చెక్కుకొని ఇంకా వేగంగా నడుస్తున్నాడు మల్లయ్య...

బిడ్డట బిడ్డ... ఎక్కన్నుంచొచ్చింది మర్యాద...? అబ్బో! గుండెల్దీసిన బంటీ కర్నపాయన..."మల్లిగా... అరేయ్ దొంగమల్లిగా" అని తప్ప తన నెప్పడూ మర్యాదగా పిలువలేదు. ఈ రోజు మల్లన్నా అంటు న్నాడు... మస్కట్ మల్లన్నా అని పిలుస్తున్నాడు... అందుకే అన్నారు పైసతోవే భాగోతమని...

తనలో తానుకున్నాడు మల్లయ్య... మాధవరావు మాటలు వినబడనట్టే తొందర తొందరగా నడుస్తున్నాడు...

"మస్కట్ మల్లయ్యా! ఓ మల్లన్నా! అట్లాగు..." అరుస్తున్నాడు మాధవరావు.

"మస్కట్ మల్లన్నా! కర్నపంతులు పిలుస్తం డుగాదె... ఎగపోసుకుంటిరికత్తండు... అట్లాగ లేవు..." ఎదురుగా వస్తున్న రంగయ్యన్నాడు...

"వింటున్ననే రంగన్న... పంతులు మాటలు మా వినబడ్తన్నయి... రానియ్... మొసపోసుకుంట ఉరికి రానియ్.. " రంగయ్యతో అని నవ్వి మరింత వేగంగా నడుస్తున్నాడు మల్లయ్య...

'ఊళ్ళో మునుపట్లా నడవడం లేదు... చేతుల్లో అధికారాలు లేవు... అందుకే ఈ మర్యాదలొ చ్చాయి... పంతులు లాంటి వాళ్ళిప్పుడు కోరలు తీసిన పాముల్లా వున్నారు. లేకుంటే వీళ్ళ పటాటోపం కొద్దేనా...? సమయమొస్తే వీళ్ళు మళ్ళీ విజృంభిస్తారు... ఎంత కోరలు తీసిందైనా పాము పామే... పాముల్లాంటి ఇలాంటి వాళ్ళను నమ్మకూడదు...' తనలో తానే గొణుక్కున్నటుకున్నాడు మల్లయ్య.

వెనక్కు చూసాడు... తన నందుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తన్నాడు మాధవరావు... చెమటలు కారుతున్నాయి. గబగబా నడవడం వల్ల ఎగపోతొస్తుంది... వినరానట్టు నటించి పంతులు నింకొంచెం ఏడ్పించాలనుకుంటూ ఇంకా వేగంగా నడుస్తున్నాడు.

"మల్లయ్యా! మస్కట్ మల్లయ్యా!" పిలుస్తూన్నాడు మాధవరావు.

కరీంనగర్ జిల్లాలో వున్న తమ ప్రాంతంలో గల్ఫ్ దేశాల్లోని ఏ దేశానికి వెళ్ళొచ్చినా ఊరివాళ్ళు మస్కట్ పోయొచ్చాడంటారు. కొందర్ని ఆ పేరుతోనే పిలుస్తారు. తమ ఊర్నుంచి మొట్ట మొదటి వ్యక్తిగా లిబియాకు పోయొచ్చాడు తాను.. ఏడేడు సముద్రాల అవతల వున్న దేశం కాని దేశమైన లిబియా నుంచి ఆరు నెలల క్రితమే తాను తిరిగొచ్చాడు. మూడు నాలుగేళ్ళ క్రితం మొదటిసారిగా లిబియా నుంచి వచ్చినప్పట్నుంచీ తననందరూ మస్కట్ మల్లయ్యనే పిలుస్తున్నారు.

తననలా పిలువడానికి గల కారణాలను మననం చేసుకున్నాడు...

మాధవరావు పిలువు విన్న మల్లయ్యకు తన నంతకు ముందు ఊరివాళ్ళు పిలిచే 'దొంగోడా... దొంగ మల్లిగా...' అనే పదాలే చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. ఊళ్ళో తాను పడ్డ అవమానాలే గుర్తుకొస్తున్నాయి. తన పది పదిహేనేళ్ళ పిలువైన

జీవితాన్ని ఊరొదిలి ఎక్కడెక్కడో గడిపిన బతుకును జ్ఞాపకం చేసుకుంటున్నాయి.

'దొంగోడా... దొంగోడా...' అన్న మాటలే ఆతని చెవుల్లో గింగురుమంటున్నాయి.

"అట్లాగె మల్లన్న... పంతులు పాపమురికత్తండు.." ఎదురొస్తున్న మరో మనిషన్నాడు.

"ఆగుత... ఆగుత..." అంటూనే వడుస్తున్నాడు మల్లయ్య.

నున్నగా కొరిగిన గడ్డం, మీసాలు, తెల్ల లాల్చీ, ధోతీ ధరించి వూలరంగడిలా కచేరీపై కూర్చొని తహసీలు వసూలు చేసేవాడు పంతులు... వసూళ్ళ సమయంలో దయాదాక్షిణ్యాలసలే చూపేవాడు కాదు. డబ్బు చెల్లించడమాలస్యమైతే దొరికిన వస్తువును తీసుకెళ్ళేవారు సుంకర్లు... రైతులను పట్వారీ, సుంకర్లు గడగడలాడించేవారు... ఎంతో మంది నాగటెడ్లను విడిపించుకొని తీసుకపోయారు... కచేరీలో కూచొని బజార్లో వెళుతున్న స్త్రీలతో పరాచికాలాడేవాడు.. బూతుజోకు లేసేవాడు... ఆతడు, ఆతని స్నేహితులు వెకిలిగా నవ్వుతుంటే స్త్రీలు అవమానభారంతో తలలు వంచుకొని వెళ్ళిపోయేవారు... ఎంతోమంది స్త్రీలతో ఆతనికి అక్రమ సంబంధాలుండేవి...

పట్వారి గూర్చి తండ్రి చెప్పగా విన్నవి, తాను చూసినవి జ్ఞాపకం చేసుకున్నాడు మల్లయ్య... తన వెనుకే వస్తున్నాతనిపై అసహనం కలిగింది.

'ఇలాంటి వాళ్ళెన్నో పాపాలు చేసారు.. పాగినవరకు అధికారాలను చలాయించారు. తాము ఊళ్ళో లేనప్పుడు ఉవ్వెత్తున లేచిన ఉద్యమాల వల్ల కుక్కిన పేనుల్లా తయారయ్యాడు... లేకుంటే వాళ్ళను ప్రశ్నించే దమ్మెవరికైనా వుండేదా?' అనుకున్నాడు.

"మస్కట్ మల్లన్నా... ఓ మస్కట్ మల్లన్నా..." గట్టిగా కేకేసాడు మాధవరావు.

'కర్మష్టీముగ వదిలేట్టు లేదు... ఇప్పుడు వీళ్ళ పరిస్థితి వూలమ్మినచోటే కట్టెలమ్మినట్టుంది... అయినా కొందరి పొగరింకా అణగలేదు... తానిలాంటి పెద్దల, దొరల బాధలు పడలేకనే కదా ఊర్ని, దేశాన్ని వదిలిపెట్టిపోయింది... పెళ్ళిచేసుకొని సుఖపడాల్సిన వయసులో పెళ్ళిపెటాకులు లేకుండా రాజ్యంగాని రాజ్యం పోయింది...'

"మల్లన్నా... పట్వారి పంతులు రికొస్తండు. ఆగలేవె..." ఆతని వెంటే వడుస్తూ అన్నాడు దుర్గయ్య.

మల్లయ్య వడక వేగం తగ్గించాడు.

"ఏమాగుడురా తమ్మి...? అయినె.. సంగతి మనకు తెలువదా? ఇయ్యాల్ల నేను కొంచెం వచ్చ గున్ననని వా వెంబడి వడుతండు... తను మంచి గున్నప్పుడు ఎంతమందిని గోసవుచ్చుకున్నడు...?"

"నువ్వన్నది నిజమేనె మల్లన్న... కాని, పంతులిప్పుడు చచ్చిన పాము... వీళ్ళ పట్వారీగిరీ లెప్పుడో పోయినయి. .. ఊల్లల్ల లొల్లులైనంక ఈల్లంత తోకలు ముడిసిండ్రు... సరెగని పంతులెందుకు నీ ఎంబడి పడుతండే... రొండు మూడు సార్లు నీ గురించడిగిండు..." అన్నాడు దుర్గయ్య.

"ఏమున్నదేంది...? నేను మళ్ళీ మస్కట్‌కు పోతె అయినె కొడుకును తీసుకపొమ్మంటడేమొ... ఇదు వరకు రెండుసార్లు సెప్పిండు... చాల రోజులైంది గద నేనొచ్చి... ఇగ పోతనని వెంబడివడుతండు... లేకుంటి ఆయనెకు వాతోనేంవని...?"

వాళ్ళు మాట్లాడుతూ వడుస్తున్నారు.

మాధవరావు వాళ్ళను చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

"తీసుకపోతె తీసుకపో లేకుంటె లేదు కని ఏదో ఒకటి చెప్పలేవు పంతులుకు... అయ్యకు వుట్టిన వలుగురు వరమ భాగోతులన్నట్టుందయినె పిల్లల సంగతి... బిడ్డలనే మంగీత మియ్యలేదు... కొడుకులు గూడ ఆవారగాల్లే అయిండ్రు..."

"ఇగో... దుర్గన్నా! మునువు పాపాల్జెత్తె తలుగుటానికి కొంత కాలం పట్టేది... తాతల్జేసిన పాపాలు మనుమలకు తలిగేటి యంటరు... ఇప్పడదంతేం లేదు... ఎప్పటి యప్పడే తలుగుతున్నయి... చేసిన పాపాలుట్టిగనే పోతయా...?"

ఇప్పుడు మాధవరావు వాళ్ళను చేరుకున్నాడు.

"ఆబ్బ నీ కదువుల అంబలి వడ..! ఏమి వడకరా మల్లన్న నీది...? విమానంలా దూసుకపోవడ్తివి...! అగుమంటె ఆగుత లేకపోతివి... ఎప్పుడు తిమ్మితంగ మాట్లాడుదామన్నా దొరుకకపోతివి... ఓసారి తాళ్ళళ్ళకు పోతివి... ఇంకోసారి పొలం దిక్కు పోతివి... మరోసారి సోపతికాల్లతోనెటో పోతివి... ఇప్పడేమొ మొత్తుకుంటున్నా ఉరుకబుచ్చుకోవడ్తివి... కొంచెం మాట్లాడుతె నీ ముల్లేం బోతంది బిడ్డ..." అన్నాడు.

గబగబా నడిసొచ్చిన అలసటతో రొప్పుతున్నాడు.

"పంతులూ! మీరు పెద్దలోకులు... మేం పేదోల్లం... మీరు మాతో వేం మాట్లాడుతరు? మల్ల మేం దొంగలమైతిమి...?" అన్నాడు మల్లయ్య నడుస్తూనే.

"చచ్చిన పామునెందుకు చంపుతవు మల్లన్నా? పాత విషయాలు మనసులో పెట్టుకోకు... ఆ కాలం పోయింది..." అన్నాడు వెంటనడుస్తూ.

దుర్గయ్య తన ఇల్లు రాగానే వెళ్ళిపోయాడు.

మల్లయ్య, మాధవరావు ఒకరి పక్క నొకరు వడుస్తున్నారు.

ఎంత మనసులోంచి తీసేద్దామన్నా, ఎంత మరిచిపోదామని ప్రయత్నించినా 'దొంగోడా... దొంగోడా...' అంటూ అవమానించిన పంతులు



## మనీషా వ్యాపార రహస్యాలు

'నిర్మా' కంపెనీవారి స్నానం సబ్బు ప్రకటనను చిత్రీకరించటం కోసం మనీషా కొయిరాలాను పారిస్ తీసుకెళ్ళారు. పదిహేను రోజులపాటు షూటింగ్ చేస్తారట. మన దేశంలో మనుషులు కొని, తోముకోవలసిన స్నానం సబ్బు ప్రకటనను అంత దూరం వెళ్ళి విదేశాలలో తియ్యటం అవసరమంటారా?

అన్నట్టు ఇంకో రెండేళ్ళ తర్వాత 'బీచ్ రిసార్ట్స్' కట్టించే వ్యాపారంలోకి దిగాలనుకుంటోందట మనీషా. అప్పుడే ఒక బహుళ జాతి సంస్థతో సంప్రదింపులు కూడా ప్రారంభించాలనీ, ఐదేళ్ళ తర్వాత తన పేరు తారగాకాక 'బిజినెస్ మాగ్నెట్'గా ప్రతిధ్వనించాలనుకుంటున్నాననీ చెప్పింది.



## బొంబాయి యాత్రల దాంపత్యం

కమల్‌హాసన్, సారిక ఈ మధ్య తరచూ బొంబాయి వెళ్తున్నారు. మద్రాసు విడిచి ఎక్కడికెళ్ళాలన్నా జంటగానే వెళ్ళాలన్న సూత్రాన్ని ఎందుకు పెట్టుకున్నారో, ఎవరికి ఎవరిమీద అనుమానంతోనో, అసలు అనుమానాలకు తావులేకుండా వుండాలనో తెలియదుకాని ఎవరికి పనున్నా ఇద్దరూ కదిలొస్తున్నారు. ఆ కార్యక్రమాల్లో భాగంగానే కమల్ హాజరుకావలసిన అవార్డు ఫంక్షన్లకూ, సినిమా పార్టీలకు సారిక తోడు వెళ్తోంటే-సారిక స్నేహితులు, పరిచయస్తులు, బంధువుల ఇళ్ళలో పెళ్ళిళ్ళకూ, పేరంటాలకూ, సీమంతాలు, సమర్త బంతులవంటి స్త్రీల కార్యక్రమాలకు కూడా కమల్ ఆమె వెంట వెళ్తున్నాడు బొంబాయి వరకూ.

శివసూర్య

రూపమే మల్లయ్య కళ్ళముందు కదుల్తుంది...

మల్లయ్య పేద కుటుంబంలో పుట్టాడు... దుర్భర దారిద్ర్యమనుభవించాడు... చిన్నతనంలోనే మాధవరావుకు పాలేరుగున్నాడు. కోడి కూయక ముందే లేచి పశువుల కొఠం దగ్గరికెళ్ళాలి... పేడ తియ్యాలి... గడ్డి వేయాలి... నీళ్ళు తోడాలి... కట్టెలు కొట్టాలి... పశువుల మేపాలి... నాగలి దున్నాలి... మోటగొట్టాలి... బంతి కట్టాలి... కోత కోయాలి... మోత మోయాలి... అన్ని పనులూ చేయాలి. ఇచ్చే జీతం అతి తక్కువ... అయినా నోరు మెదపకూడదు... తెల్లవారక ముందు మంచి రాత్రి వరకు ఒళ్ళు వంచకుండా ఎంత పనిచేసినా తిట్లు తప్పేవి కావు... ఆరోగ్య పరిస్థితి ఎలా వున్నా పనులూ తప్పేవి కావు... ఎన్నోసార్లు తన్నులు తిన్నాడు... ఎంత పని చేసినా మాధవరావు కర్కోటకుడిలాగే ప్రవర్తించేవాడు.

అతనికి పాలేరుగా వుండి పనిచేయడం సాధ్యం కాదని మరో దొరకు పాలేరుగున్నాడు. అక్కడా పరిస్థితి అంతకు భిన్నంగా ఏం లేదు. పాలేరుతనం చాలించుకొని కూలి పనులు చేయడం ప్రారంభించాడు. బావులు తవ్వడం, బంతులు కొట్టడం... లాంటి పనులెన్నో చేసాడు... అయినా ఏ పనీ కడుపు నింపలేదు... ఈలోగా అతని తల్లిదండ్రులు మరణించారు... ఉన్న అర ఎకరం చేను ఏదో సాకుతో మాధవరావు కలుపుకున్నాడు.

ఆకలితో ఎన్నోసార్లు మలమల మాడాడు మల్లయ్య. అప్పుడప్పుడే నూనూగు మీసాల మాత్ర యవ్వనంలోకి అడుగుపెడుతున్నాడు మల్లయ్య. నాలుగు రోజులుగా కూలి లేదు... ఇంట్లో ఒక్క బియ్యపిత్తూ లేదు... గదుకన్నం వండుకుందామన్నా జొన్నలు లేవు... కొనుక్కోవడానికొక్క పైస కూడా లేదు... ఈ నాలుగు రోజుల్లో రెండుసార్లు మిత్రుడింట్లో తిన్నాడు.

ఏం చేయాలో తోచక మంచంలో పడుకొన్నాడు మల్లయ్య... ఇద్దరు స్నేహితులొచ్చి ఊరుబయటకు తీసుకెళ్ళారు. కడుపులో ఎలుకలు పరుగెత్తుతున్నాయి మల్లయ్యకు... ఎదురుగా ఈత చెట్లు కనబడ్డాయి. వాటికి వేలాడుతూ మట్టి ముంతలు... అందులోంచి కమ్మని కల్లువాసన.

"మల్లన్నా! కల్లు బుడ్లు పడుచుకొని తాగుదాం..." అన్నాడొతని స్నేహితుడు.

"వద్దు... ఎవ్వలన్న చూస్తె మంచిగుండది..." అన్నాడు మల్లయ్య.

"ఎవ్వలేం జూడరు... ఏం జేత్తరు పట్టు..." ఇంకో మిత్రుడు బలవంతం చేసాడు.

ఓ దిక్కు కడుపులో పేగులరుస్తున్నాయి. ఔననక తప్పలేదు. ముగ్గురు కలిసి మూడు చెట్లకున్న 'బుడ్లు' విప్పారు. కడుపు నిండా కల్లు తాగారు... ఖాళీ కుండలను యథాస్థానంలో కట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంతలో కావలికాడు చూసాడు. కింద నిల్చొనున్న ఇద్దరూ అతన్ని చూసి పారిపోయారు. మల్లయ్య నిచ్చెన దిగబోయేంతలో కావలికాడొచ్చి పట్టుకున్నాడు.

ఎంత మొత్తుకుంటున్నా వినకుండా ఊళ్ళోకి లాక్కెళ్ళాడు.

పంచాయితీ పెట్టారు...

కొందరు పాపం పోనీయిలే అన్నారు... కొందరు ఇలాంటివి వదలకూడదన్నారు... మాధవరావు మాత్రం పట్టుబట్టాడు... అతనికి శిక్ష పడాల్సిందేనన్నాడు... వదిలిపెట్టేది లేదన్నాడు.

"కల్లు దొంగ గాడిద కొడుకా... దొంగ మల్లయ్యా!" అని సంబోధించాడు.

"కల్లు లొట్టి మెడలో వేసి ఊరేగించాలి..." అన్నాడు...

ఆ మాటల కందరూ ఒప్పుకున్నారు.

డప్పులు తెచ్చారు... ఖాళీ లొట్లు మల్లయ్య మెడలో వేసారు... ఈతాకులు దండలు వేసారు... డప్పులు కొడుతూ 'దొంగోడా, కల్లు దొంగా' అనుకుంటూ హేళన చేస్తూ ఊరంతా తిప్పారు. మాధవరావుకు పాలేరుతనం మానుకున్నందుకు, ఓసారి తిరగబడి మాట్లాడినందుకు ప్రతీకారం ఇలా తీర్చుకున్నాడనుకున్నాడు మల్లయ్య.

ఈ అవమానంతో మల్లయ్యకు తల తీసేసినట్టయింది. అవమానాగ్నిలో అతని హృదయం భగభగ మండుతూంది.

ఆ రోజునుంచాతన్ని 'కల్లుదొంగ... దొంగ మల్లయ్య' అనే పిలుస్తున్నారు. పట్వారైతే కనిపించినప్పుడల్లా వెకిలిగా నవ్వుతున్నాడు. మరీ ఒత్తి పట్టి పిలుస్తూ అవమానిస్తున్నాడు.

ఎన్నో అవమానాలను భరిస్తూ అతికష్టంగా ఊళ్ళో ఆరు నెలలు గడిపాడు మల్లయ్య.

మాధవరావు తన కుటుంబ పరిస్థితి గూర్చి, కొడుకుల గూర్చి ఏవేవో చెబుతున్నాడు... గత జీవిత పుటలను తిరగేస్తున్న మల్లయ్యకు ఒక్క మాటా చెవికెక్కడం లేదు.

తన ప్రక్కన నడుస్తున్న మాధవరావు మల్లయ్య కళ్ళకు విషసర్పంలా కనబడుతున్నాడు... తనవెంటుకొని నడుస్తుంటే తేళ్ళు, జెర్రులు పాకినట్టనిపిస్తూంది...

అప్పుడు తనవెంతో అవమానించిన వాళ్ళే ఈ రోజు మర్యాదగా పిలుస్తున్నారు. దొంగోడా అన్న వాళ్ళే మల్లన్నా అని పిలుస్తున్నారు. కల్లు దొంగని తిట్టిన వాళ్ళే మస్కట్ మల్లయ్యా అని గౌరవిస్తున్నారు. అంటే బెల్లమున్నచోటే ఈగలు ముసురుతాయన్నమాట... తానీ రోజు కొంత డబ్బులో ఓ స్థితిలో వున్నాడు... తనకో ఇల్లుంది... కొంత పొలముంది... ఏ కార్యమైనా తనవందరూ

## ప్రేమా లేదు దోమా లేదు



నీలికళ్ళ సెక్సీ సెక్సీ సుందరి కరిష్మాకపూర్‌ని వినోద్‌ఖన్నా సుపుత్రుల కొడుకు, యువ హీరో అక్షయ్‌ఖన్నాతో వున్న ఎఫైర్ గురించి అడిగితే "ఇప్పుడు నా కెరీర్ లైన్ మంచి స్వింగ్‌లో వుంది. అది నిర్లక్ష్యంచేసి ప్రేమ... దోమా అంటూ, తప్పటడుగులు వేసేంత పిచ్చిదాన్ని కాదు. ఇది వరకు గోవిందా, అజయ్‌దేవగన్‌లతో నాకు సంబంధాలు అంటకట్టారు. ఇప్పుడు అక్షయ్‌ఖన్నా వంతు వచ్చింది. ఇలాంటి రూమర్స్ అన్నీ బాలీవుడ్‌లో మామూలే" అంటూ ఎంతో తెలివిగా జవాబు చెప్పింది.

— రుద్రనేత్ర

## 'కుష్బూ' ఫెర్ఫ్యూమ్స్ పిచ్చి



పేరులో సువాసనని దాచుకున్న శ్రీమతి కుష్బూ ప్రభుకి పెర్ ఫ్యూమ్స్ అంటే చెప్పలేనంత ఇష్టమట! ఈవిడ దగ్గర లెక్కలేనన్ని పెర్ఫ్యూమ్స్ వుంటాయి. మార్కెట్‌లోకి వచ్చిన ప్రతి కొత్త సెంటుబాటిల్‌ని పర్చేజ్ చేస్తుంది. ఇక్కడ సరియైనవి దొరకని రోజుల్లో పారిస్, లండన్, సింగపూర్ మొదలైన దేశాల నుంచి ఎంత కష్టపడైనా తెప్పిస్తుందట! ఎవరి పిచ్చి వాళ్ళకానందం.

పిలుస్తున్నారు. అందరు పది రూపాయిలు చదివిస్తే తాను ఇరవై రూపాయిలు చదివిస్తున్నాడు. ఊరి వాళ్ళతో పాటు చుట్టాలు, బంధువులూ తన చుట్టూ మూగుతున్నారు...

మాధవరావు తన కొడుకును మల్లయ్యతో పాటు తీసుకుపోవాల్సిన అవసరం గూర్చి చెబుతున్నాడు... మల్లయ్యకు మాత్రం పాత విషయాలు జ్ఞాపకమొస్తున్నాయి.

దొంగతనం వల్ల అవమానమైన తర్వాత ఓ సారి చెల్లెలింటికి పోయాడు తాను. ముఖం ముడుచుకుంది చెల్లెలు... తననో పురుగును చూసినట్టు చూసింది.

అలిగి అత్తగారింటికి, చెడి చెల్లెలింటికి పోవద్దన్న పాత సామెత జ్ఞాపకం వచ్చింది. ఒక్కపూట కూడా ఉండకుండానే తిరిగొచ్చాడు. అలాంటి చెల్లెలిప్పుడు అన్నయ్యా అని ప్రేమవొలకబోస్తుంది... దొంగోడి కెవ్వలు పిల్లనిస్తామన్నవాళ్ళే ఇప్పుడు తాను దాదాపుగా వడీడుకొచ్చినా పిల్లనిస్తామంటున్నారు... కొందరు కట్నం కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు..."ఇదీ లోకం..." తనలో తానే నవ్వుకున్నాడు.

మాధవరావు ఏదేదో మాట్లాడుతూనే వున్నాడు.

"మాట్లాడవెందుకు మల్లన్నా? నువ్వు మళ్ళీ ఎప్పుడు మస్కట్‌కు పోతున్నావు?" అన్నాడు.

వీళ్ళకు తాను మళ్ళీ పోవడం కావాలి... తమ వాళ్ళు పోవడానికి తన సహాయం కావాలి. అందుకే తన వెంట పడుతున్నారు. ఒడ్డు చేరే వరకు ఓడ మల్లప్పా... ఒడ్డు చేరింతర్వాత బోడ మల్లప్పా అనే రకం వీళ్ళు. వీళ్ళకు తాను పోవడమే కాని ఇతర విషయాలొద్దు... తనలాగే కొంత డబ్బు సంపాదించడం వీళ్ళ ఉద్దేశం... కాని అందుకోసం తానెన్ని పణంగా పెట్టాడు...? ఎన్ని అవమానాలను భరించాడు? ఎంత మానసిక క్షోభ ననుభవించాడు? ఎంత ఆత్మాభిమానాన్ని చంపుకొని పనిచేసాడు? తాననుభవించిన జీవిత మెవరికి తెలుసు? తాను పైకెంతో సంతోషంగా వున్నట్టు కనబడతాడు... కాని, తనలోపలెన్ని అగ్నిపర్వతాలున్నాయో వీళ్ళకేం తెలుసు? అయినా ఇప్పుడు మస్కట్ పోవడమే మంత సులభం కాదు... ఎన్నో మోసాలు... ఎంతో దగా...

తనలో తాననుకున్నాడు మల్లయ్య...

"పోత... పోత..." అన్నాడు మాధవరావుతో.

వాళ్ళు మాట్లాడుకుంటూ మూడు బజార్ల దగ్గరకు చేరుకున్నారు. అక్కడ వేపచెట్టు నీడకున్న బండల మీద గద్దె మీద కొంత మంది కూర్చొని మాట్లాడుకుంటున్నారు.

"మస్కట్ మల్లయ్యా! ఇట్రా... వచ్చి కూచో... పంతులేంది మల్లన్నెంబడి పడ్డాడు... పంతులూ! వులిబక్కవడ్డా వులి చారలు బక్కవడద్దు కదా...! ఏం గావాలె" అన్నాడు మల్లెత్తు లోదెలు...

"చచ్చిన పామునెందుకు చంపుతర్రా..." అని గద్దె మీద కాళ్ళు కిందికి చాపుకొని కూర్చున్నాడు మాధవరావు... ఆతనికి కొంచెం దూరంలో మల్లయ్య కూర్చున్నాడు.

"ఏం మల్లయ్యా! మస్కట్ కెప్పుడు పోతున్నవు" అడిగాడు రాఘవరెడ్డి.

ఆ ఊళ్ళో ముఖ్యంగా ఇదువరకు బాగా బతికినవాళ్ళకు మల్లయ్య మళ్ళీ పోవాలనే వుంది. ఆతడు కట్టెలమ్మినచోటే పూలమ్ముకున్నట్టు తమ కళ్ళ ముందు బతకడం వాళ్ళకిష్టం లేదు. ఆ విషయాన్నర్థం చేసుకున్నాడు మల్లయ్య... ఆతడేం మాట్లాడకుండా తలూపాడు.

"మల్లన్న ఇగ పోకే నువ్వు సంపాయించిన కాడికి సాలు.." అన్నాడు ఆతని స్నేహితుడు రాజయ్య... నవ్వి ఊరుకున్నాడు మల్లయ్య.

వాళ్ళందరూ ఏవేవో మాట్లాడుకుంటున్నారు... మాధవరావు మాత్రం మల్లయ్యనేదేదో అడుగుతున్నాడు... చెబుతున్నాడు... ఊకొడుతున్నాడు కానేం మాట్లాడటం లేదు. ఆతని శరీరమే ఇక్కడుంది కాని మనసెక్కడెక్కడో తిరుగుతుంది... ఆతని కళ్ళ ముందెన్నో విషయాలు కదులుతున్నాయి. కొద్ది నిమిషాల్లో ఆతని మనసు గత పదిహేనేళ్ళ జీవిత పుటలను తిరిగేస్తూంది...

ఊళ్ళో దొరల, పెద్దలోకుల ఆధిపత్యాన్ని సహించలేక, తనపై దొంగగా పడ్డ ముద్రతో కలిగే అవమాన భారాన్ని మోయలేక ఎవరికీ చెప్పకుండా ఊరొదిలి వెళ్ళిపోయాడు మల్లయ్య. పట్నంలో రకరకాల పనులు చేసాడు... ఎందులోనూ తృప్తిగా లేదు. అటు తర్వాత భివండి వెళ్ళిపోయాడు. అక్కడ హోటల్లో క్లీనర్‌గా పనిచేసాడు... రిక్షా తొక్కాడు... తన వృత్తి కాకున్నా మరమగ్గాల మీద పని చేసాడు... బట్టలుతకడం కూడా చేసాడు... ఇంకా అనేక పనులు చేసాడు.

తనలాంటివాళ్ళపై ఊళ్ళో కంటె కూడా ఎక్కువ దౌర్జన్యాలుండటం గమనించాడు... రిక్షా లాగితే తనకారోజు. కూలి పడ్డా పడకున్నా యజమానికైతే చెల్లించక తప్పేది కాదు... చెల్లించకుంటే గూండాలు దౌర్జన్యంగా వసూలు చేసేవారు. తన్ని మరీ వసూలు చేసేవారు. ఊళ్ళో దొర సుంకర్లు, అనుచరుల కంటె ఘోరంగా ప్రవర్తించేవారు.

తాను వ్యాధిగ్రస్తుడై చేతగాకుండా వున్నా రిక్షా బాడుగ మాత్రం తప్పేది కాదు... ఇలాంటి పట్టణాల్లో తనలాంటి వాళ్ళపై దోపిడీ మరింత కర్కశంగా, అమానుషంగా వున్నట్టు గమనించాడు.

మూడేళ్ళ తర్వాత కొంత డబ్బుతో ఇంటికొచ్చాడు. తెల్లబట్టలతో ఇంటికొచ్చిన మల్లయ్యను అంతా ఆశ్చర్యపోయారు. వాళ్ళలా ఆశ్చర్యపోతుండగానే కొంత పొలం కొనుక్కున్నాడు... చిన్న ఇల్లు కట్టుకున్నాడు. .. తీగల రాజయ్య కొడుకును తీసుకొని మళ్ళీ వెళ్ళిపోయాడు.

అక్కడి వాతావరణం పడక తీగల రాజయ్య కొడుకు ఏడాదిలోగానే చనిపోయాడు. ఆతని కోసం నానా కష్టపడ్డాడు మల్లయ్య. ఇండియన్ ఎంబసీకి తెలుపడానికెంతో శ్రమపడ్డాడు. తనను చూసి అక్కడి వాళ్ళు కన్నెర్ర చేసారు. ఆతని ఇన్సూరెన్స్, మిగతా డబ్బు తీగల రాజయ్యకు పంపించేసరికి తల ప్రాణం తోక కొచ్చింది. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి దేశం కాని దేశంలో కన్నుమూసిన తన ఊరివాని మరణం మల్లయ్యకు షాక్‌లా వుంది. ఐదారు నెలల వరకాతడు మనిషే కాలేదు... అయినా తన ధ్యేయాన్ని గుర్తుంచుకొని పనిచేయక తప్పలేదు. చేయకుంటే వెళ్ళదు... పోగా తన మానసిక పరిస్థితితో వాళ్ళకేం పట్టింపు లేదు... తన ఆరోగ్య పరిస్థితి వాళ్ళ కసలే



"ఏమేవ్ రంగీ- మీ అయ్యగారికి ఆఫీసులో ఒకవాడితో సంబంధం వుందని అనుమానంగా వుందే!"
పనిమనిషితో చెప్పిందామె.
"అయన్నీ నాకు చెప్పమాకండి. నాకు అసూయ కల్గుతుంది."

* * *

మెంటల్ హాస్పటల్లో ఓ పేషెంట్ నీళ్ళలోకి గాలం వేస్తున్నట్టుగా చేతుల్తో అభినయిస్తున్నాడు. అటు వెళ్ళిన డాక్టర్ పేషెంట్‌ని పలకరిద్దామని "ఎన్ని చేపలు పట్టావ్?" అనడిగాడు.
"నీకేమన్నా పిచ్చా- నీళ్ళు లేకుండా చేపలెలా వుంటాయి" అన్నాడు.

* * *

"డాక్టర్ మీరు చేసిన ట్రీట్‌మెంట్ అమోఘం. మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు."
"క్యాష్ అయితే మంచిది. చెక్ అయినా ఫరవాలేదు."

* * *

అవసరం లేదు... వాళ్ళకు కావల్సింది పని...

ఊళ్ళో దొరకు, భివండిలో రిక్షా యజమాని లాంటివాళ్ళకు, అక్కడ కంట్రాక్టర్‌లాంటివాళ్ళకు పెద్దగా తేడా వున్నట్టు కవపడలేదు మల్లయ్యకు... పైగా వీరిలో మొదటి వ్యక్తి కంటె రెండవ వ్యక్తి, రెండవ వ్యక్తి కంటె మూడవ వ్యక్తి ఎక్కువ దౌర్జ న్యకారులుగా. కవబడ్డారు.

ఆరు నెలల క్రితమే ఊరికి తిరిగొచ్చాడు మల్లయ్య. మరింత భూమిని కొన్నాడు. ఊళ్ళో చాలా మార్పులు రావడం గమనించాడు... మళ్ళీ ఆతడు వెళ్ళిపోతాడనే అనుకుంటున్నారు.

"పెళ్ళా పెటాకులా పోకేం జేత్తాడు?"

"ఇక్కడేముంది? అక్కడికి పోతె బాగ సంపా యించచ్చు..."

"సంపాయించి ఎవ్వలకు పెడతడు లెయ్యి"

తనను గురించి రకరకాలుగా అనుకోవడం విన్నాడు. ఈ ఆరు నెలలుగా ఊళ్ళో పరిస్థితులను గమనిస్తున్నాడు. తాను ఊరు వదిలిపోయినప్పటికీ ఇప్పటికీ గల తేడాను గమనిస్తున్నాడు... కొంత మంది దొరలు ఊళ్ళొదిలి వెళ్ళిపోవడం ఆతని దృష్టిలో కొచ్చింది... యాభైలు, వందల ఎకరా లున్న దొరల వ్యవసాయాలు మూలపడటం గమ నించాడు... తన భవిష్యజ్జీవితం గూర్చి నిర్ణయం తీసుకున్నాడు...

తన ఇన్నేళ్ళ జీవితాన్ని మూడు ప్రదేశాల్లో తాను బతికిన బతుకును నెమరువేసుకున్న మల్లయ్యకు ఊరే ఇష్టదాత్మీయమైందిగా కనబడుతూంది.

ఇష్టదాతని హృదయం తేలికైంది...

"మల్లయ్యా! ఏమో బాగాలోచిస్తున్నవు...? నడి బజార్లో కూచొని ఆలోచనలో పడ్డవేంది? మేమం దరం మాట్లాడుతుంటె నువ్వేం మాట్లాడవేంది...? పంతులు పిల్లలనట తీసుకపోతవా...?" అన్నాడు వర్సిరెడ్డి.

ఆ మాటలతో ఈ లోకంలో కొచ్చాడు మల్లయ్య.

అయినా ఏం మాట్లాడలేదు.

"ఓ మస్కట్ మల్లయ్యా! చప్పుడు జెయ్య వేంది...?" మళ్ళీ అన్నాడు వర్సిరెడ్డి.

"నేనిగ మస్కట్‌కు పోను..." మెల్లగా అన్నాడు మల్లయ్య.

"ఇప్పుడా? ఎప్పటికా?" ఒకతనడిగాడు.

"ఎప్పటికీ..."

మల్లయ్య మాటలు విని అందరూ నోళ్ళు తెరి చారు.

"పోక ఏం చేస్తవోయిక్కడ?" వ్యంగ్యంగా అడి గాడొకతను.

"పెళ్ళి చేసుకుంటాను... రెండెడ్లు కొనుక్కొని వ్యవసాయం చేస్తాను."

"మేం చేసింది చాలదా?"

"ఇక ఈనె ఎవుసంజేసి పండిత్తడు వుట్లకు వుట్లు..."


# శైలకుమార్ సీరియల్



# ది బెట్

త్వరలో


"ఇగ పొడుగైతడు తియ్యి..."

"మంచి మంచి ఎవుసాలే మూలకు పడ్డయి..."

"అయినా ఈయెనెకెవ్వలిత్తరట పిల్లను?"

"ఇంకా బాలాకుమారుడనుకుంటున్నడా... ముప్పయేండ్లెప్పుడో దాటినయి..."

ఊహించింది, ఆశించింది జరుగకపోయే సరికి మనిషికో మాటంటున్నారు మల్లయ్యను... ఒకరిద్దరు ఆతనిని సమర్థించినవారూ లేకపోలేదు...

అందరి మాటలూ విన్నాడు మల్లయ్య.

ఎవరిపైనా ఆగ్రహించలేదు.

"మీరనుకున్నది ఆయితలేదని మీకెందుకింత కుళ్ళు? నేనెవుసం చేయద్దా? ఇప్పుడు మన లాంటోల్ల పరిస్థితులు మునుపటంత అధ్వా న్నంగేం లేవు... మన ప్రాంతంల దొరలు, దాతలు చాలామంది ఊళ్ళిడిసి వెళ్ళిపోయిండ్రు... ఇప్పుడు ఒక్కల దగ్గర్నే నూర్ల కొద్దెకురాలు లెవ్వు... పాలేర్ల బెట్టి చేసుకునెటోల్ల ఎవుసాలు చాలవరకు బందయినయి. స్వయంగ ఎవుసం చేసుకునేటోల్లే భూములు కొనుక్కుంటండ్రు... మునుపటి తీరుగ ఫలాన సావుకారికే పంట నమ్మాలన్నది గూడేం లేదు.. మనిమిష్టమున్నోల్ల కమ్ముకోవచ్చు... ఇప్ప డేదొ బ్రహ్మాండంగ ఉంటదంట లేను కని బట్ట పొట్టకు డోక లేదనిపిత్తంది.

ఇగ పెళ్ళి గురించి... నాకు ముప్పయైదేండ్లు... నేనేం పదిహేనేండ్ల పిల్లను చేసుకుంటనంటలేను... మా వ్యాసపూప బిడ్డ ముండమోసి ఇంటిమీ దున్నది... ఆమెను చేసుకుంట... నేను చేసేది తప్పా...?"

మల్లయ్య మాటలనందరూ విన్నారు. అవి కొంద రికి రుచించాయి. కొందరికి రుచించలేదు... కాని అందరిలో ఆలోచన రేకెత్తించాయి.

"మల్లయ్యా! ఊళ్ళేం పాడైంది? నా కొడుకు గూడ నీ వెంబడొస్తడుపో... బొంబాయిల కంట్రా క్టరును చూపెట్టు... ఖర్సులు పెట్టుకుంట... ఇంకొన్ని రోజులు పోయి డబ్బులు సంపాయించు కరా..." అన్నాడు మాధవరావు.

"పంతులూ! మీరు ఆక్కడేమో వుందనుకుంటు న్నరు... మీకింత భూమున్నది కద... వంగి పని సెయ్యమనుండ్రి మీ కొడుకులను... భూమితోని మా బతుకన్న... భూమినిడిసిపెట్టి, ఊర్నిడిసిపెట్టి పోవుడంటె పంటచేను వదిలిపెట్టి పరిగేరుకున్నట్టే... అందరు పట్నాలెంబడి పడితేమత్తది? చూదుండ్రి... ఇంకొన్నేండ్లల్ల అందరు పొలాలకు రావల్సత్తది..." అని లేచి నిల్చున్నాడు మల్లయ్య.

"కడుపు నిండిన మాటలు గట్లనే వుంటయి... ఈనేమొ బాగ సంపాయించుకచ్చుకోని నీతులు చెప్పతండ్రు... అందరట పొలాలల్లకత్తరట... ఊళ్ళు బువ్వ పెడుతయట బువ్వ..." అన్నాడు వ్యంగ్యంగా నర్సిరెడ్డి.

'కొంత సంపాదించిన నిజమే... కాని దాని కోసం ఎన్ని పణంగా పెట్టాను...? వయసును! ఆరోగ్యాన్ని! అభిమానాన్ని! సర్వస్వాన్ని! ఇవన్నీ మీ కెలా చెప్పాలి...?'

తనలో తానే గొణుక్కున్నటనుకుంటూ ఇంటికె ళ్ళాడు మల్లయ్య...